

బాల
(1945-1959)
Abroad:
US $70
(Including packing and forwarding charges by Air Mail)
1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)
Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust"
payable at "Hyderabad" and sent to :
1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500
వాహిని బుక్ ట్రస్ట్



వాహిని బుక్ ట్రస్ట్

1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

"BALA" Children's Illustrated Monthly





# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

**న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య)** **న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)**

బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
శ్రీరంగం నారాయణబాబు
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు (సుమబాల)
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వేంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు

మాస్టర్ కుందు
పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు (స్వామి చిత్రానంద)
బొడ్డుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాల్టీ
'నానా' (వడ్డాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య

చెరువు ఆంజనేయ శాస్త్రి
పిల్కా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
మసూనా
వాకాటి పాండురంగరావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి (వై. రాంబాబు & సాయి)
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాలి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి

**1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)**

**Abroad: US $70** *(including packing and forwarding charges by Air Mail)*

Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500



























సంపుటి : 5
సంచిక : 10
జనవరి: 2006

# రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల :
రూ. 20/-

ముఖచిత్రం : **రంగవల్లి** చిత్రకారుడు : **బాలి**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

కథాపీఠం :: సదభిప్రాయము - వియోగి ... 14
మధురం.... మధురం.... - అనామకుడు ... 29
అనగనగా ఒక మంచికథ :: రంగుల రాట్నం
- పూడిపెద్ది శేషుశర్మ ... 42
అనువాద కథ :: ఎద్దు ... 51
- ఆంగ్లం : హెచ్.హెచ్. మన్రో (సాకీ)
తెలుగు : గిడుగు రాజేశ్వరరావు
కథాప్రహేళిక :: వ్యాపార వస్తువు
- చావా శివకోటి ... 58
డిటెక్టివ్ కథ :: నేరం దాగదు - డి. కామేశ్వరి ... 79
సీమాంతరం - పురాణపండ రంగనాథ్ ... 87

## కవితాలంకారికులు

డా. సి. నారాయణరెడ్డి ... 2
కాన్స్టన్‌టైన్ పి. కవాఫీ - త్రిపుర ... 12
వి. శ్రీలక్ష్మి ... 40
ఆదూరి సత్యవతీదేవి ... 92

## విశేష రచన

హాస్యరస 'గంగారత్నం' - కంపల్లె రవిచంద్రన్... 24
సంక్రాంతి కార్టూన్లు - భగవాన్... 99

## ప్రత్యేక రచన

మనకు తెలియని మన వేమన
- అధికారి వేణుగోపాలరావు ... 54

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ : సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11
ముళ్ళ కుర్చీలు - ఎలక్ట్రాన్ ... 26
కథాప్రహేళిక (137 - 138) ఫలితాలు ... 48
అమెరికా కోకిలమ్మ పదాలు - డా. వేద ... 57
సాహితీవైద్యం - వసుంధర ... 62
అమెరికా ఆటవెలది పద్యాలు - నిశాపతి ... 93
రచనా సమీక్ష ... 94

## సీరియల్ రచనలు

ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర... 32
వీర విక్రమార్కుము (అను)
బొమ్మలు చెప్పిన కథలు - పాలెపు బుచ్చిరాజు... 72
అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్ రాజు... 96

## అక్కడక్కడక్కడా

సంక్రాంతి కార్టూన్లు

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

శాండిల్య మార్కెటింగ్
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్:24614641, 24602491

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

**'అన్నప్రాసన నాడే ఆవకాయా'** అన్నట్లు పాఠకులుగా రూపాంతరం చెందే స్కూలు విద్యార్థులు ఒక్కసారిగా అత్యుత్తమ సాహిత్యాన్ని జీర్ణించుకోలేరు. అందుకే తేలిగ్గా హరాయించుకోగలిగే తేలికపాటి సాహిత్యం పట్ల ఉత్సుకత చూపుతారు. అది సహజం!

1950లలో విద్యార్థిగా ఉన్న రోజుల్లో స్కూలు నుంచి ఇంటికి వెళ్ళే దారిలో ఉన్న జిల్లా గ్రంథాలయంలో దూరడం అలవాటు. రకరకాల పత్రికలతో పాటు చాలా పుస్తకాలు ఉండేవి. దొరికింది దొరికినట్లు చదవడం జరిగేది. అప్పుడే 'వాడేవీడు', 'కాళరాత్రి', 'మహామాయ' లాంటి పుస్తకాలు ఎక్కువ ఆకర్షించేవి. ఆ తర్వాతి కాలంలో ఎర్ల్ స్టెన్లీ గార్డ్‌నర్, అగాథాక్రిస్టీ మొదలైన ఆంగ్ల రచయితల రచనలు ఆకర్షించేవి. పెరల్ బుక్, ఆర్కేనారాయణ్ కూడా సమాంతరంగా ఆకర్షించేవారు. అంటే ఏమిటి? తేలికపాటి సాహిత్యం నుంచి ఆలోచించతగ్గ సాహిత్యం పట్ల అనురక్తి పెరుగుతూ వచ్చిందన్నమాట. ఈ పరిణామక్రమం చాలామంది చవి చూచి ఉంటారు. కానీ ఒప్పుకోవడానికి ఇష్టపడరు.

తెలుగులో ప్రథమ అపరాధ పరిశోధక నవల 'వాడే వీడు' – రచయిత శ్రీ దేవరాజు వెంకట కృష్ణారావు. పరిశోధకుడ్ని 'పత్తేదారు' అనేవారు. ఆ తర్వాత్తర్వాత 'డిటెక్టివ్' అనడం అలవాటయింది. ఆ నవల ప్రభావంతో మహాకవి శ్రీశ్రీ కూడా డిటెక్టివ్ నవల రాశారట. ఆ నవలను ఉటంకిస్తూ చిన్న చిన్న టుమ్రీలు 'తెలుగు స్వతంత్ర'లో ప్రచురించారట కూడానూ.

లబ్ధప్రతిష్టులైన సాహితీపరులు ఎందరో పత్తేదారు నవలలు రాశారు. అవన్నీ మామూలు సైజులోనే వచ్చేవి. పెర్రీమాసన్ నవలలకు మూడువేపులా పేజీలకు రంగు ఉండేది. ఆ ప్రభావంతో తెలుగులో కూడా పాకెట్ సైజు డిటెక్టివ్ నవలల ప్రచురణ ప్రారంభం అయింది. అలా వచ్చిన మొదటి నవల 'ఆనకట్ట మీద హత్య' (రచన : ఆరుద్ర)ట. ఆ తర్వాత ఆరుద్రగారు రాసిన 'పలకల వెండిగ్లాసు', 'అణాకొక బేడ స్టాంపు', 'డిటెక్టివ్' మాసపత్రికలో రాసిన కథలు చాలామందికి గుర్తుండే ఉంటాయి (ఈ కథలు ఇదివరలో 'రచన'లో పునఃప్రచురించడం జరిగింది). వీటి ధర అర్ధరూపాయి, రూపాయి ఉండేది. దాంతో కుర్రాళ్ళకి అందుబాటులో ఉండేవి. వేలం వెర్రిగా చదివేవారు. అదో ప్రభంజనంలా రెండు దశాబ్దాలు తెలుగు వారిని ఊపేసింది. ఆ సాహిత్యం చెడుని కలిగించేది కాదు. పఠనాసక్తిని పెంపొందించింది. తద్వారా మంచి సాహిత్యం పట్ల మొగ్గుకు మార్గం సుగమం చేసింది.

ఎప్పుడైతే యువత 'కెరీర్ ఓరియంటెడ్' చదువులకి అంకితం కావడం మొదలైందో అప్పుడే ఈ తేలికపాటి సాహిత్యం కనుమరుగు కావడం ప్రారంభించింది. ఆ సాహిత్యం మెల్లగా పత్రికల్లో చోటు సంపాదించుకోవడం మరొక కారణం. ఈ పరిణామాల నేపథ్యంలో మంచి సాహిత్య మార్గం పట్టడానికి మూలకమైన ఒక ముఖ్యమైన దారి కనుమరుగైంది. అయితే ఈ మార్పు ఆంగ్ల సాహిత్యంలో రాలేదు. ఈనాటికీ 'లైట్ రీడింగ్' ఆంగ్లంలో లభ్యమౌతూనే ఉంది. ఆ గాడిలో పడి మంచి సాహిత్యం వైపు పయనించడం అన్నది ఆయా వ్యక్తుల మనఃస్థాయిని బట్టి ఉంటుంది. పఠనాసక్తిని పెంపొందించడంలో 'పత్తేదారు' సాహిత్యం నిర్వహించిన పాత్ర మరువరానిది!

**158**




'ప్రత్యేక రచన' శీర్షికన ప్రొ॥ కవనశర్మ గారి 'భగీరథ యత్నాలు' వ్యాసం చదివాను.

సామాన్యునికి సహితం జలవనరులు, పర్యావరణం మీద అవగాహన కలిగే విధంగా సమగ్రమైన వివరణతో మంచి వ్యాసాన్ని అందజేశారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సులో నీటి వనరుల శాఖలో నదులు – కాలువలు ప్రత్యేకతలుగా చేసుకుని ఆచార్య పదవిని నిర్వహించిన అనుభవం, పరిజ్ఞానంతో వెలిబుచ్చిన అభిప్రాయాలు ఆమోదయోగ్యమైనవిగా వున్నాయి.

నేడు మన నేతలు జలయజ్ఞం అంటూ అపర భగీరథులుగా ప్రచార ఆర్భాటాలకు పోవడం ఎటువంటి పరిస్థితులకు దారి తీస్తుందో అర్థం కాకుండా వుంది. యిది ఆందోళనకరమైన విషయం.

మంచి వ్యాసాన్ని అందజేసిన ప్రొ॥ కవనశర్మగారికి, ప్రచురించిన సంపాదకులకు ధన్యవాదాలు.

***– వి.వి. సుబ్బరాజు** (కాకినాడ)*

ఈ నెల కథలలో "తులసెమ్మ కొడుకు" తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తప్పక చదవదగిన కథ. ఈనాటి విద్య నిత్యజీవితంలో ఎంత నిరుపయోగంగా ఉందో చక్కగా చెప్పారు. పిల్లల అభిరుచులకి ప్రాధాన్యం ఇవ్వాలని, తమ అభిప్రాయాలని పిల్లలపై రుద్ద రాదని మంచి సలహా ఇచ్చారు. రచయిత్రికి అభినందనలు. రచనాసమీక్షలో సమీక్షలు రాయటం లేదు పుస్తకాల సినాప్సిస్ రాస్తున్నారు. ఈ నెల ఉత్తరాల శీర్షిక లేకపోవటం బొట్టు లేని పునిస్త్రీ మాదిరి ఉంది 'రచన'. రచయితల అడ్రసులు ఇవ్వండి.

***– కె. రామారావు** (హైదరాబాద్)*

ఘంటసాలగారి జయంతి సందర్భంగా వ్యాసం బాగుంది. ఇక కథలు చెప్పక్కర్లేదు – సూపర్బ్. కవితలు ప్రచురణ కొనసాగిస్తున్నందుకు థ్యాంక్స్. యిక "సాహితీ వైద్యం" శీర్షిక గురించి – రచయిత కావాలనుకున్న ప్రతి వాడూ – సాహితీవైద్యంలో టానిక్కు త్రాగి 'రచన'లో అడుగు పెట్టాల్సిందే.

'రచన' దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందాలని ఆశిస్తూ...

***– సలిగంటి విజయ్‌కుమార్** (నల్లగుట్ట)*

పల్లెల్లో ఉండే పాత సంస్కృతిని, సాంప్రదాయాల్నీ, యువతలో రేకెత్తించే ఆశావాదాన్ని తెలియజెప్పే కథని సాహిత్యానికి వివక్షత లేదు అన్న పెద్ద మనసుతో ప్రచురించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు.

విభిన్న ప్రక్రియలతో ఆసక్తికరంగా, విజ్ఞానదాయికంగా 'రచన'ను తీర్చిదిద్దుతున్నందుకు మరోసారి మనసారా కృతజ్ఞతలు.

***– పంజాల జగన్నాథం** (కరీంనగర్)*

మనిషి ఎదుగుతున్నా తన మనసు మాత్రం బాల్యంలోలా నిర్మలంగా, ఏ కల్మషం లేకుండా ఉండడం అసాధ్యమైనా ఇలా ఉంటే బావుంటుంది అని ప్రయోగాత్మకంగా చెప్పిన శ్రీసిహెచ్. శ్రీనివాసమూర్తి గారి స్వేచ్ఛానువాదం "నాకో పసిబిడ్డ కావాలి" చక్కని పదాల సరళితో ఉంది. ప్రతి మనిషిలో బిడ్డ ఉంటాడని అది ఎవ్వరు ఎవ్వరికి ఇవ్వడానికి ఇష్టపడరు అని చెప్పడం బావుంది. ఇలాంటి మంచి కథలు వారి నుంచి రావాలని కోరుకుంటున్నాను.

నరకాసుర సంహారిణి, సత్యభామ, మొక్కపాటి వారి ముఖచిత్రం చాలా అందంగా ఉంది.

***– క్రొవ్విడి లావణ్య, సందీప్** (కొత్తగూడెం)*

నవంబరు '05 'రచన'లో ఎం.ఎస్.వి. గంగరాజుగారి కథ 'ఉత్తరాయిణ పుణ్యకాలం' కథ మొదటి నుంచీ చివరి దాకా బాగా చదివించింది. అయితే– ఉపనయనం మూఢనమ్మకం కానపుడు అది ఉత్తరాయన పుణ్యకాలంలోనే జరగాలనుకోవడం మూఢనమ్మకమెలా అవుతుందీ?

బహుమతులుంటేనే గానీ మంచి కథలు పంపించరని రచయితల మీద మీరు నింద వేసారుగానీ, గత రెండు సంచికల నుంచీ చాలా మంచి కథలు ప్రచురించారు.

రచయితలు మంచి కథలే పంపిస్తారు, సంపాదకులు కానుకోరంతేనేమో! ఏమంటారు?

***– గాంధారపు ప్రేమానందం** (ఉక్కు నగరం)*

"అ అంటే అమ్మ" (అక్టోబరు 2005 సంచిక) కథలో అనూరాధగారు "అసలు వాడుక భాష స్త్రీల సొత్తు, స్త్రీ ధనం. దాన్ని కాపాడుకునే బాధ్యత మీదే.." అని గోపాలం ద్వారా తెలియబర్చారు. అలా అని ఇది ఒక్క స్త్రీలకే పరిమితం కాదు. తెలుగు భాష రోజు, రోజుకి దిగజారిపోతున్నాది – అంటే దానికి తెలుగు ప్రజలందరూ బాధ్యులే. ముఖ్యంగా రచయిత, రచయిత్రులు. వీరిలో ఎక్కువ శాతం తెలుగు రచయిత(త్రు)లుగా పేరు తెచ్చుకోవాలని అనుకుంటూనే దండిగా ఇంగ్లీషు పదజాలంని తెలుగు రచనల్లో దట్టిస్తున్నారు. చివరకి కథ పేరైనా ఇంగ్లీషులో పెట్టకపోతే కొంతమందికి చిన్నతనంగా ఉంటుంది. అలా అని 'రేడియో' అంటే 'శబ్దగ్రాహక యంత్రం' అని చెప్పమని కాదు గాని – ఈ ఇంగ్లీషు అంటే తెలుగువారికి ఇంత వ్యామోహం ఎందుకు? పోనీ ఇంగ్లీషులో మనవారు అంత పండితులా అంటే, అదీ లేదు. ఇంత జనాభా వున్న తెలుగు వారి ఇంగ్లీష్ రచనలు కాని, ఆంగ్ల పత్రికల్లో వారి వ్యాసాలు గాని, మహా వుంటే ఒకటో, అరో ఎప్పుడో ఒకసారి కనిపిస్తూ వుంటాయి.

మన భాష వల్లే మనకని ఒక రాష్ట్రం వచ్చింది. తెలుగు భాష మాధుర్యం వల్లే దక్షిణాది శాస్త్రీయ సంగీతానికి పట్టుకొమ్మ అయిన త్యాగరాజు కీర్తనలు వెలిశాయి. అటువంటి తెలుగు భాషని మనం ఎంత ధారాళంగాను, ఎంత స్వచ్ఛంగాను వాడితే అంత వృద్ధిలోకి వస్తుంది. ఇది మనందరి

బాధ్యత!

– కావూరు రామరావు (హైదరాబాద్)

## ఉషశ్రీ మిషన్

కొన్ని వేల సంవత్సరాలైంది మానవ జాతికి ఆదికావ్యాన్ని వాల్మీకీ, పంచమ వేదాన్ని వ్యాసుడూ అందించి. వాటిని అధ్యయనం చేసి, అవగాహన చేసుకుని – ఆ కథలు స్థలకాలాలకి అతీతాలని గుర్తించారు ఉషశ్రీ. అవి పురాణాలైనప్పటికీ వాటిలోని ధర్మసూక్ష్మాలూ, నైతిక విలువలూ ఈనాటి సమాజానికి ఎంతో అవసరమని గ్రహించారు. వాటి ప్రచారానికై తన జీవిత కాలమంతా కృషి చేశారు.

ఆ కృషి ఆయనతో ఆగిపోకూడదనే ఆశయంతో ఆయన కుటుంబ సభ్యులచేత ప్రారంభించబడింది 'ఉషశ్రీ మిషన్'.

మిషన్ కార్యక్రమాలు – ఈతరం పిల్లలు మన మహేతి హాసాల ప్రాముఖ్యాన్ని తెలుసుకోవడం కోసం రామాయణ భారతాలు అంశాలుగా విద్యార్థుల వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం, భారతీయ సంస్కృతి రక్షణకై కృషి చేస్తున్న వారిని 'ఉషశ్రీ సంస్కృతీ సత్కారం'తో సన్మానించడం, ఉషశ్రీ పుస్తకాల ప్రచురణ, ఉషశ్రీ గళాన్ని క్యాసెట్లు, సీడీలూగా శ్రోతలకి అందించడం.

ఆంధ్రదేశమంతటా ఉషశ్రీ ఉపన్యాసాలు విన్నారు. కొందరు అభిమానులు ఆ ఉపన్యాసాలని క్యాసెట్ల రూపంలో భద్రపరచుకుని ఉంటారు. అటువంటి ఉపన్యాసాల క్యాసెట్లు సేకరించే ప్రయత్నంలో ఉంది 'ఉషశ్రీ మిషన్'. క్యాసెట్లు తమ దగ్గర ఉన్నవారు, వాటిని మాకు అందించి మా ప్రయత్నాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం.

***Contact:*** *E-mail:* drgayatri@hotmail.com; *Phone:* 022-22183149/9848598797 / 9848113681; *Address:* F-16, Ruby Roof, 152 Motinagar, Erragadda, Hyderabad - 500 018; *Website:* ushasri.com

– డా. గాయత్రీదేవి *(ముంబయ్)*




## వచ్చే సంచికలో....

- కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథల వివరాలు
- కథల పోటీలో బహుమతి పొందిన కథల ప్రచురణ ప్రారంభం
- ప్రత్యేక రచన : నవలా రచయితగా అర్నాద్ : కవనశర్మ
- 'రాచకొండ రచనా పురస్కారం' అందుకుంటున్న అర్నాద్‌గారి సరికొత్త కథ 'బంధం'
- అనగనగా ఒక మంచి కథ : భానుమతీ రామకృష్ణ



# మనకు తెలియని మన వేమన




**(అ) ఉపోద్ఘాతం:**

"ఉప్పు కప్పురక్కె బిందె హోలికె యిదె
నోడె నోడె రుచిగళ జాడ బేరె
పురుషరల్లి పుణ్యపురుషరు బేరయా
విశ్వదాభిరామ వినురవేమ"

నేను పని చేసే విశ్వేశ్వరయ్య అయిరన్ అండ్ స్టీలు ప్లాంట్ (భద్రావతి, కర్ణాటక) టెక్నికల్ లైబ్రరీలో ఏదో పుస్తకము వెదికే క్రమంలో అనుకోకుండా నా కంట బడిన ఈ కన్నడ పద్యాన్ని చదివి తబ్బిబ్బయ్యాను. ఎందుకంటే అది మన యోగి వేమన గారి "ఉప్పుకప్పురంబు ఒక్క పోలిక నుండు" పద్యానికి కన్నడనువాదము. కొందరు కన్నడ కవులను, వారి కన్నడ పద్యాలను, జిజ్ఞాసతో పరిశీలించి పరిశోధించగా, తెలుగువారు గర్వపడే విషయాలెన్నో తెలిసాయి. వాటిని 'రచన' పాఠకులతో పంచుకునే ప్రయత్నమే ఈ – వ్యాసము.

**(ఆ) జీవనం :**

కుమారగిరి వేమభూపాలుని మూడవ పుత్రునిగా, నందన సంవత్సరం కార్తీకపౌర్ణిమ (1412) రోజున పుట్టిన వేమారెడ్డి, అరవై ఎనిమిది సంవత్సరాలు జీవించి, శార్వరి సంవత్సరం చైత్రమాసపు శుక్ల పక్ష నవమి (1480)లో దేహత్యాగం చేశాడు. కొండవీటి రాజకుమారునిగా రాజభోగాలనుభవించిన వేమారెడ్డి – యోగి వేమనగా మారటానికి నాలుగు కారణాలు కనబడుతున్నవి. (అ) ఒరిస్సా గజపతుల దండయాత్రలు – కొండవీడు పతనం; (ఆ) గయ్యాళి భార్య – సంసార సుఖ రాహిత్యం (ఇ) సోమశేఖర గురువు శిష్యరికము – ప్రభావము (ఈ) శైవ సాంప్రదాయ గురువు లంబికా శివయోగి – శైవదీక్ష. యోగి వేమన తెలుగు నేలంతా సంచరించి, ప్రజల నోళ్ళలో నానుతున్న పదాలతో, అచ్చ తెలుగులో పద్యాలు చెప్పాడు. చెడును చూసిందే తడవుగా, కుండ బద్దలు కొట్టినట్టుగా, ఖండిస్తూ పద్యాలు చెప్పిన వేమనను, ఆయన కవిత్వాన్ని, తెలుగు నేలపై ఒక వర్గము వారంగీకరించలేకపోయారు. తెలుగు దేశములో "పిచ్చివాడు" గా ముద్ర వేయించుకున్న వేమనను, కన్నడలో కొందరు కవిగా, తత్వవేత్తగా, రాజయోగిగా, తమ గురువుగా భావించడము ఆశ్చర్యమే! ఆయన జీవిత కాలములోనే అతని పద్యాలు కన్నడ, తమిళ భాషలలోనికి అనువదింపబడ్డాయి లేదా అనుసరించబడ్డాయి. తెలుగు పండితులు "వేమన కవి కానే కాడు" అని తిరస్కరించగా, మరుగున పడిన పద్యాలను, భూమిలో దాగిన అపూర్వ రత్నాలను తవ్వి తీసినట్టుగా, కొందరు తెల్లదొరలు వెలుగులోనికి తెచ్చారు. కేవలం దిన నిత్యం మాట్లాడడానికి, క్రైస్తవ మత ప్రచారానికి అవసరమైన తెలుగును నేర్చుకోవడానికి కూర్చున్న తెల్లదొరలు, వేమన సాహిత్యంలోని అచ్చ తెలుగును, సామెతలను, పలుకుబడులును, నుడికారాలను, ప్రజల భాషను, మూఢాచారాలను ఖండించే సంఘ సంస్కరణాభిలాషను గమనించి, ప్రచారము చేయడమే కాకుండా, ఇంగ్లీషు, లాటిన్, ఫ్రెంచి మొదలైన ప్రపంచ భాషలలోనికి అనువదించి, తెలుగు కవులలో ఎవరికీ దక్కని అపూర్వ గౌరవాన్ని కలిగించారు (ఈ సందర్భంలో డా.ఎన్. గోపిగారు, పారిస్ ప్రతిలో దొరికిన మనకు తెలియని ఏడు వేమన పద్యాలను సముద్ధరించి ఉదయం పత్రికలో ప్రచురించడము స్మరించదగ్గది).

అధికారి వేణుగోపాలరావు

**(ఇ) తెల్లదొరల కృషి :**

**ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ దొర, 1829, మద్రాసులో "వేమన పద్యాలు :**

నైతిక, ధార్మిక, విమర్శనాత్మక (Verses of Vemana : Religious, Moral & Satirical) అనే శీర్షికన వేమన పద్యాలను ప్రచురిస్తూ, పీఠికలో "గ్రీకు కవి లూసియన్ మాత్రమే వేమనకు సరిసాటి" అంటూ ప్రపంచానికి పరిచయం చేశాడు. వేమన పద్యాల ప్రచురణకు ప్రయత్నించిన మరో తెల్లదొర మేజర్ ఆర్.యం. మెకడొనాల్డు "తెలుగు సాహిత్య జగత్తులో వేమన వంటి కవి మరొకరు కానరారు" అంటూ వేమనకు అగ్రతాంబూలమిప్పించాడు. దక్షిణ భారత జానపద గీతాలు (The Folk Songs of Southern India) అనే గ్రంథాన్ని ప్రచురించిన మరో బ్రిటీష్ దొర కాంప్‌బెల్, వేమనను "జనకవి"గా ప్రస్తుతించాడు. క్రీ.శ. 1792 నుండి 1823 వరకూ చెన్నై చుట్టుపక్కల నివసిస్తూ, హిందూ సంస్కృతిని అధ్యయనం చేసిన ఫ్రెంచి విద్వాంసుడు, జె.ఎ. దుబాయ్, 1814లో ఫ్రెంచి భాషలో "హిందువుల ఆచార వ్యవహారాలు" (Hindu manners, customs & Ceremonies) అనే గ్రంథాన్ని ప్రచురించారు. ఆగ్రంథంలో వేమన గూర్చి ఇలా

వ్యాఖ్యానించాడు:

"తెలుగు దేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన కవులలో రెడ్డి జాతీయుడైన వేమనొకడు వివేకము, స్వాతంత్ర పిపాస ఉన్న ఆయన పద్యాలంటే నాకు చాలా ఇష్టము."

వేమన పద్యాలపై కృషి సల్పిన మరో ఇద్దరు తెల్లదొరలు (అ) విన్సెంట్ స్మిత్,1910లో ప్రచురించిన తన "హిందూ దేశ చరిత్ర" ద్వారా (ఆ) రాయనల్ బార్నెట్ తన "భారత దేశ హృదయము" (Heart of India) అనే గ్రంథం ద్వారా.

**ఈ. భారతీయుల కృషి :**

పాశ్చాత్యులు - అందులోనూ మన లను బానిసలుగా పిలిచిన తెల్లదొరలు - వేమనను కీర్తించడము మొదలు పెట్టాక కాని, మనవారు వేమనను అంగీకరించ డానికిష్టపడలేదు. ఊరూరా తిరిగి, తాళ పత్రాలు సేకరించి, వేమన పద్యాలను ప్రాచుర్యం చేసిన వారిలో కొందరు భారతీ యులు : కొమఱ్ఱాజు లక్ష్మణరావు, డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డి, వెంగూరి సుబ్బా రావు, శేషాద్రి - రమణ జంట కవులు, వేటూరి ప్రభాకరశాస్త్రి, శ్రీరామ - నృసింహ కవులు, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, వేంకట పార్వతీశకవులు, రఘుపతి వెంకట నాయు డు, ఆర్. పూర్ణాచార్య మొదలగువారు. ఈ విషయంలో కృషి సల్పిన ప్రచురణాల యాలు (అ) త్యాగరాయశెట్టి కంపెని, ఆంధ్రప్రదేశ్ (ఆ) వావిళ్ళ రామస్వామి కంపెని, చెన్నై, తమిళనాడు (ఇ) వేమన గ్రంథమాల, హులకోటె, ధారవాడ జిల్లా, కర్ణాటక, మొదలైనవి.

**(ఉ) వేమన - కన్నడ :**

కన్నడ కవి "విద్యాపర్వతమ"ని పిలువబడే సర్వజ్ఞ, వేమనతోపాటు సోమ శేఖరుని వద్ద శిష్యరికం చేసాడు. సర్వజ్ఞ వ్రాసిన 'త్రిపదు'లలో వేమన ప్రభావము స్పష్టంగా కనపడుతుంది. తెలుగు వారిగా, సర్వజ్ఞ, వేమనను అనుకరించాడని చెప్పడము అతిశయోక్తి కాదేమో! 1916లో



వేంకటేశ్వర ప్రెస్సు, బెంగుళూరు వారు శ్రీరామలింగకవి సంపాదకత్వంలో "వేమన -సర్వజ్ఞ సంవాదము" అనే గ్రంథాన్ని ప్రచురించారు. వేమన ఒక పద్యం తెలుగు లో చెబితే, దానికి జవాబుగా లేదా అను సరణగా లేదా అనుకరణగా సర్వజ్ఞ కన్నడ పద్యం చెప్పడము ఆ గ్రంథ విశేషము. వేమనను కన్నడ దేశములో ప్రచారము చేసినవారు, మైసూరు, బరోడా, ఆంధ్ర విశ్వవిద్యాలయాలకు ఉపకులపతిగా పని చేసిన డాక్టరు. కట్టమంచి రామలింగా రెడ్డిగారు. తన కన్నడ శిష్యులందరికీ "తెలుగు కలియబేకప్ప, వేమన విచారధార మనన మాడబేకప్ప" (తెలుగు నేర్చుకొండి, వేమన విచారధారను మననం చేయండి) అని హితవు చెప్పిన డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు "కవితత్వ విచారం" అనే గ్రంథాన్ని ప్రచురించడమే కాకుండా, ధారవాడలో ప్రతీ సంవత్సరం జనవరి 19న "వేమన జయంతి" ఆచరించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంలో రాళ్ళ పల్లి అనంతకృష్ణశర్మగారు, డాక్టరు కట్ట మంచి రామలింగారెడ్డిగారి వద్ద చేరటము, తదనంతరము వారి ఆశీర్వాదంతో మైసూరు విశ్వవిద్యాలయంలో తెలుగు పీఠానికి అధిపతి కావడము, వారు కూడా వేమన పద్యాలపై పరిశోధనలు జరపడము స్మరించుకోదగ్గది.

(మిగతాభాగం పత్రికలో చదవండి)

ఆధునిక కవిత్వ చరిత్రలో ఒక ముఖ్యమైన కవిగా గుర్తింపబడ్డ గ్రీక్ కవి
**కాన్స్టటన్టైన్ పి. కవాఫీ** *(Constantine P. Cavafy : 1863-1933)* కవితలు

# ఓ ముసలాయన



అల్లరల్లరిగా వున్న
కఫే వెనకాతల
టేబుల్ మీదికి తల వంచి
కూచున్నాడో ముసలాయన

అతని ముందర ఒక వార్తా పత్రిక
తోటి మనిషి మరెవరూ లేదు
దిక్కుమాలిన వృద్ధాప్యపు అసహ్యంలో
అతనిప్పుడు కూచుని
దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు

ఇన్నాళ్ళూ యిన్నేళ్ళూ
తనకి శక్తీ అందమూ
వాక్కు మీద అధికారమూ వున్నప్పుడు
తనేమీ సుఖించలేదు

అతనికి తెలుసు
చూస్తూనే వున్నాడు
వయస్సు ఎంతో మీద పడిందని
అయినా అతనింకా యువకుడిగా వున్న రోజులు
అయ్యో నిన్నో మొన్నో అనిపిస్తోంది

వివేచన తనని ఎంత మోసం చేసిందని
విచక్షణా జ్ఞానం మీద ఎంత నమ్మకం వుండేది
'ఇంకా రేపు అనేది వుంది బోలెడు కాలం వుంది'
అన్న అబద్ధాన్ని నమ్మేడు
అంతా తన మూర్ఖత్వం

జ్ఞాపకం తెచ్చుకుంటున్నాడు
'ఎన్ని హఠాత్ ప్రేరణల్ని అణిచేసుకున్నాను'
ఎంత సుఖాన్ని త్యాగం చేశాను
పోగొట్టుకున్న ప్రతి అవకాశమూ

ఒక్కొక్కటీ
అతని అర్థం లేని వివేకాన్ని
వెక్కిరిస్తోంది

.... యింత ఆలోచించి
యింత జ్ఞప్తికి తెచ్చుకుని
ఆ ముసలాయన తల
గిర్రున తిరుగుతుంది
టేబుల్ మీదికి తల వంచుకుని
నిద్రపోతాడు.

*(1897)*

# కిటికీలు

భరించశక్యం గాని రోజులు
యీ మసక చీకటి గదుల్లో
పచారు చేస్తూ
నేను కిటికీల కోసం వెతుకుతూంటే –
ఏదైనా కిటికీ తెరిస్తే అదో పెద్ద
ఓదార్పు –
కాని కిటికీలేవీ దొరకవు
లేక
నేను ఏ కిటికీనీ కనుక్కోలేను
ఏ కిటికీనీ కనుక్కోలేకపోవడమే
అతి శ్రేష్ఠం... గాబోలు
కిటికీలోంచి వచ్చే కాంతి
ఒక కొత్త నియంతృత్వం అవ్వొచ్చు

ఏ కొత్త విషయాన్ని అది నాకు
ప్రదర్శిస్తుందో
ఎవరికి తెలుసు. *(1903)*



# గోడలు

ఏ జాలీ దయా ఏ సిగ్గూ
లేకుండా
యీ ఎత్తైన గొప్ప గోడల్ని
నా చుట్టూ కట్టేశారు



యిప్పుడు నేనిక్కడ
నిరాశతో కూచున్నాను
మరి దేని గురించీ ఆలోచించకుండా

యీ తలరాత నా మనస్సుని కొరుకుతోంది
పైన ఎన్నో పనుల్ని చేయాల్సి వుంది
అయ్యో వాళ్ళు యీ గోడల్ని కట్టేస్తూ వుంటే
నేనెందుకు ఏ జాగ్రత్తా పడలేదు

అయితే వాళ్ళు యీ గోడల్ని
చకచకా కట్టేస్తూ వుంటే
నేనెప్పుడూ ఏ చప్పుడూ వినేలేదు
నాకు తెలిసీ తెలియకుండానే
పై ప్రపంచాన్నించి
యిలా నన్ను మూసేశారు. *(1896)*

ఇంగ్లీషు : ఎడ్మండ్ కీలీ, ఫిలిప్ షెరార్డ్
తెలుగు : త్రిపుర

# ఉపోద్ఘాతం

కుర్చీ విలువ అది ఉన్న స్థానాన్ని బట్టి మారుతుంది. కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల హోదాలు వారు కూర్చున్న కుర్చీల వల్లే సంక్రమిస్తాయి. ఆయా హోదా లతో బాటు ఎన్నో బాధ్యతలూ ఉంటాయి, వాటికి తగిన అధికారాలూ ఉంటాయి. అధికార సద్వినియోగం, అధికార నిరుప యోగం, అధికార దుర్వినియోగం, బాధ్యతా యుతం, బాధ్యతారహితం – ఈ అయిదు ఉప అంశాలూ ఆ కుర్చీలో కూర్చున్న వ్యక్తి సామర్థ్యానికి వివిధాలైన నిర్వచనాలిస్తాయి. కుర్చీలో కూర్చున్న వ్యక్తి వ్యక్తిత్వాన్ని బట్టి ఆ కుర్చీ ప్రతిభ పెరగవచ్చు, ఆ కుర్చీ అంటే గౌరవంతో కూడిన భక్తి లేదా భయంతో కూడిన భక్తి కలుగవచ్చు, కొన్ని విపరీత పరిస్థితుల్లో ఆ కుర్చీ అందరికీ లోకువా కావొచ్చు.

బల్లకివతలి కుర్చీలోంచి అవతలి కుర్చీలోకి మారినా, కింది అంతస్తు కుర్చీ లోంచి పై అంతస్తు కుర్చీలోకి మారినా బాధ్యతల్లో మార్పు ఉంటుంది. ఆ మార్పుల కనుగుణంగా ఉద్యోగి దృక్పథమూ మారి తీరాలి. లఘు కోణ వీక్షణం గురు కోణ విశాల వీక్షణంగా మారాలి. బల్ల దగ్గరికి వచ్చిన సమస్యని ఎదుటివారి దృష్టితో కూడా పరిశీలించగలగాలి. యిది జరగని నాడు అసంతృప్తి తరంగాలు చిన్నగా మొదలై మహా కెరటాలుగా మారిపోతాయి.

కర్తవ్య నిర్వహణలో తల ఎత్తి, కార్యా లయానికే పరిమితమైన సమస్యల పరి ష్కారం సులువుగానే సాధించవచ్చు. కాని స్వార్థమూ, వ్యక్తిగతమైన మనస్పర్థలూ ఒక పక్కా, బాహ్యమైన స్థానిక, ప్రాంతీయ, రాజకీయ ఒత్తిళ్ళు మరొక పక్కా ఎప్పుడైతే రంగ ప్రవేశం చేస్తాయో, ఆ సంస్థ నడిచే బాటలో గోతులేర్పడతాయి. బాధ్యాతా యుతమైన దిళ్ళ కుర్చీలలో ముళ్ళు మొలు చుకొస్తాయి. అడుగడుక్కీ అడ్డంకులు కలిగించే అవతారాలకీ, అందరూ దొంగలే అన్న ప్రాతిపదిక మీద నిర్ధారించిన నియ మాలకీ కొదవలేని కారణంగా, సంస్థల పురోగతికి పాటుపడేవారికి నిత్యశృంఖ లాలు పడ్తూనే ఉంటాయి. గోటితో చేసే పనికి గొడ్డలితో ప్రయాసపడవలసి వస్తుంది.

నిర్ధారితమైన రీతిలో బాగు చేస్తే ఓ యంత్రం




బాగుపడ్తుంది. నిర్ధారితమైన రీతిలో నిర్మాణం కావించబడ్డ వంద యంత్రాలు ఒక్క మీట నొక్కడంతో ఒకేలా పనిచేస్తాయి. వంద మాటలు చెప్పినా యిద్దరు మనుషుల్ని ఒకేలా పనిచేయించం చాలా కష్టసాధ్యం! బాధ్యతారాహితమైన ఒక్క వ్యక్తిని సక్రమమైన మార్గంలో పెట్టడా నికి ఎన్నో ప్రయత్నాలు చెయ్యాలి.

అయితే బాధ్యతాయుతమైన కుర్చీల్లో కూర్చునువాళ్ళందరూ ఎంతటి ప్రయాసలు పడవలసి వస్తుందా అంటే –

'ఎప్పటికేది ప్రస్తుతమో ఆ మాటలాడి, యితరుల *నొప్పింపక, తన మనసును కష్ట పెట్టుకోక తప్పించుకొనేవాడు ధన్యుడు'* అంటాడు సుమతీ శతకకారుడు. యిది జారిపోయే గుణం అంటే Escapism.

యిక వేమనగారేమంటారంటే – 'ఆలో చించి పనిచేసేవారు తక్కువ. తంత్రములతో పని జరుపుకొనేవారు ఎక్కువ. ఈ తంత్ర పూజలు గారడి వాని బొమ్మలు వంటి వారు మాత్రమే!' ఈ మాటలూ సత్యదూరం కాదు. ఈ పంథాలో కొంతకాలం బండి నడిచినా ఎప్పుడో ఉన్నట్టుండి బండి బోల్తా పడ్తుంది.

'మేనేజ్‌మెంట్' 'అంటే 'ఎలాగో బండి నడిపించటం' అన్న భావార్థాన్ని తీసుకొంటే – మన దేశంలో అన్ని రంగాల్లోనూ జరుగు తున్నదదే. తమంతట తాముగా, తాము కూర్చున్న కుర్చీల బాధ్యతలు నిర్వహించక పోతే పెద్ద కుర్చీల్లో కూర్చున్న వారికి, సామ, దాన, భేద, దండోపాయాలు ఉపయోగిం చక తప్పదు. End justifies the means అనే ఆంగ్ల సూక్తి ఉంది. 'అంతిమ లక్ష్యాన్ని సాధించినప్పుడు అవలంబించిన మార్గాలు అనుచితం కాదు'. యిదీ చాలా చర్చనీ యాంశమే! స్వలాభాపేక్ష లేకుండా నైతిక బలం ఉన్న వారికి ఒకలా, కాని వారికి మరోలా ఈ సూక్తి వర్తిస్తుంది.

సమస్యలు లేని సంస్థలుండవు. ఆలో చించవలసిన విషయం ఏమిటంటే – అవి వచ్చినవా, తెచ్చినవా? అని మాత్రము!



*(మిగతాభాగం పత్రికలో చదవండి)*